# మిట్స్ కు ట్రిబుల్ ఎ రేటింగ్




# వైఎస్ఆర్-అన్నమయ్య
## వార్త

## ప్రజలకు పరిష్కారమే ప్రధానంగా...ప్రతి సమస్యకు తక్షణ స్పందన.

స్వగ్రామంలో ప్రజాదర్బార్ నిర్వహించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చిన్నమండెం, జూన్,15 ప్రభాత వార్త : మండలంలోని బోడిరెడ్డిగారి పల్లి గ్రామంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదివారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి తక్షణమే పలువురు అధికారులను ఆదేశించారు. పలు సమస్యలకు ప్రత్యక్షంగా పరిష్కారాన్ని అందించిన మంత్రి ప్రజల్లో విశేష విశ్వాసాన్ని నెలకొల్పారు. ప్రజలకు దగ్గరగా ఉంటూ పరిష్కారమే ప్రధానంగా...ప్రతి సమస్యకు తక్షణ స్పందన, పరిష్కారమే లక్ష్యం చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



# పేద విద్యార్థులకు పట్టం కట్టిన తల్లికి వందనం...

- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి
- తల్లికి వందనం పథకం విజయవంతం -
- సీఎం చిత్రపటానికి పాలాభిషేకం, భారీ కేక్ కట్




రాయచోటి, ప్రభాతవార్త

పేద విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన ఆదారంగా నిలిచిన తల్లికి వందనం పథకం విజయవంతంగా అమలవుతున్న సందర్భంగా రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ఆదివారం నాడు లబ్ధిదారులతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్‌ను కట్ చేసి పథకం విజయాన్ని ప్రజలతో కలిసి జరుపుకున్నారు. పథకంతో ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు తల్లుల బ్యాంక్ ఖాతాల్లో నేరుగా నిధులు జమ అవడం విద్యలో వెలుగులు నింపిందని మంత్రి పేర్కొన్నారు. తల్లిని గౌరవించడం అనేది ఒక కుటుంబానికి మాత్రమే కాదు... సమాజానికి పునాది. ఈ భావనతో తల్లికి వందనం పథకాన్ని సీఎం చంద్రబాబు నాయుడు గారు ప్రారంభించారని," అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులు, తల్లులు, విద్యార్థులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరి ముఖాల్లో ఆనందం వెలుగులు కనిపించాయి.

## ప్రపంచ వృద్ధుల వేధింపుల అవగాహన దినోత్సవం":

కడప జూన్ 15 ప్రభాతవార్త




గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ వారి ఆదేశానుసారంగా సెక్రటరీకంసీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప వారి సూచనల మేరకు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులచే చౌడమ్మ ఓల్డ్ ఏజ్ హోం నందు మరియు బృంద ఓల్డ్ ఏజ్ హోమ్ నందు "ప్రపంచ వృద్ధుల వేధింపుల అవగాహన దినోత్సవం" సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ ఈ సందర్భంగా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ కి చట్టపరమైన సహాయం, చట్టపరమైన అవసరాలు, నల్సా (లీగల్ సర్వీసెస్ టు సీనియర్ సిటిజన్) స్కీం 2016, ఉచిత న్యాయ సహాయము, తల్లిదండ్రులు మరియు వయోవృద్ధుల పోషణ మరియు సంక్షేమ చట్టం 2007 మరియు ఆంధ్రప్రదేశ్ తల్లిదండ్రుల వయోవృద్ధుల పోషణ సంక్షేమ నియమావళి 2011 ను వివరించారు. సంరక్షణ , భద్రత కల్పించవలసిన వృద్ధులను విడిచిపెట్టిన, పరిత్యాగం చేసే విధంగా బుద్ధిపూర్వకంగా వ్యవహరించిన అట్టివారు శిక్షార్హులు. శిక్షాకాలం గరిష్టంగా మూడు నెలలు జైలు శిక్ష లేదా అపరాధ రుసుము గరిష్టంగా ఐదు వేల రూపాయలు లేదా రెండింటినీ కలిపి విధించ వచ్చును. అర్హులు తగిన సమాచారం కొరకు, సూచనలకు మరియు న్యాయ సేవల కై ప్రతి ఆర్డీవో ఆఫీసు నందు సంప్రదించగలరు. కడప జిల్లాలో మూడు ట్రిబ్యునల్స్ కలవు అవి రెవెన్యూ డివిజనల్ అధికారి కడప, రెవెన్యూ డివిజనల్ అధికారి రాజంపేట, రెవెన్యూ డివిజన్ అధికారి జమ్మలమడుగు. అప్పిలేట్ అధికారిగా జిల్లా కలెక్టర్ గారు వ్యవహరిస్తారు. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100, సీనియర్ సిటిజన్స్ హెల్ప్ లైన్ నెంబర్ 14457 మొదలగు అంశాలపై అవగాహన కలిగించారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయసేవాధికార సంస్థ కడప వారి దృష్టికి తీసుకొని రావచ్చును అన్నారు. "ప్రపంచ వృద్ధుల వేధింపుల అవగాహన దినోత్సవం 2025 థీమ్: దీర్ఘకాలిక సంరక్షణ సౌకర్యాలలో వృద్ధుల దుర్వినియోగాన్ని పరిష్కరించడం ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ప్రవీణ్ కుమార్, వెల్ఫేర్ ఆఫ్ డిఫరెంట్లీ ఏబుల్ సీనియర్ సిటిజన్స్ డిపార్ట్మెంట్ సూపర్డెంట్, సంస్థ ప్రతినిధులు మరియు సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.

# సంక్షేమ జాతర

## రేపు అన్నదాత సుఖీభవ



## నిన్న తల్లికి వందనం.

## ..ఒకే నెలలో కోటి మందికి పైబడి ఆర్థిక సాయం రికార్డ్ !!



ఇది కదా సంక్షేమం అంటే...కలకడలో ఒకే ఉమ్మడి కుటుంబంలో 12 మందికి తల్లికి వందనం




తల్లికి వందనం సక్సెస్ తో చంద్రబాబుకు పూలాభిషేకం చేస్తున్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి

రాజంపేట జూన్ 15 ప్రభాతవార్త రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సంక్షేమ జాతరను నిర్వహిస్తోంది. సంక్షేమ పథకాల అమలులో ఖిమాన్ మహారాజాఖి అయ్యారు నారా చంద్రబాబు నాయుడు. పగ్గాలు చేపట్టి ఏడాది పూర్తయిన నేపథ్యంలో చంద్రబాబు సర్కార్ ఎవరు ఊహించని విధంగా ఒకే నెలలో కోటి మందికి పైబడి సంక్షేమ పథకాల అమలులో ఆర్థిక సాయం అందించి దేశంలోనే రికార్డు సృష్టించినట్లేనా? నాలుగు కోట్ల జనాభాలో కోటి మందికి ఒకే నెలలో ఆర్థిక సహాయం అందించడం నిజంగానే రికార్డు అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ఎందుకంటే కూటమి ప్రభుత్వానికి ప్రజలు పట్టాభిషేకం చేయడం వెనుక సూపర్ సిక్స్ హామీలు ఎంత క్రియాశీలకంగా పని చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈనెల 13న 54,94,703 విద్యార్థులకు తల్లికి వందనం అమలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 20న మరోసారి 51,57,163 మంది అన్నదాతలకు కేంద్ర ప్రభుత్వం అందజేసే పీఎం కిసాన్ నిధులతో కలిపి రాష్ట్రం కూడా మేమున్నామంటూ ముందుకు వచ్చింది. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఒక్కో రైతుకు మొదటి విడతగా పిఎం కిసాన్ నిధులతో కలిపి 7వేల రూపాయలు ఆర్థిక సాయం అందించేందుకు రంగం సిద్ధం చేసింది. ఇప్పటికే ఈ పథకం కు సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విధాన ప్రకటన కూడా చేశారు. ఇప్పటికే రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద చెల్లింపులు చేసేందుకు బ్యాంకుల్లో ఈ కేవైసీ ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు ప్రచారం చేస్తున్నారు. తల్లికి వందనం పథకం ద్వారా సంక్షేమ పథకాల అమలులో చంద్రబాబు ఎంత గట్టిగా అమలు చేయాలని భావిస్తున్నారో తల్లిదండ్రులు ప్రత్యక్షంగా చూసి సంతోషంతో ఉక్కిరిబిక్కిరి అయ్యారు. అన్నమయ్య జిల్లా కలకడలో జగన్ హయంలో ఉమ్మడి కుటుంబం చెందిన ఒకరికి అమ్మ ఒడి పథకం మంజూరు అయితే అదే నేడు చంద్రబాబు తీసుకున్న నిర్ణయం ఫలితంగా ఏకంగా ఆ ఇంట్లో 12 మంది విద్యార్థులు ఉంటే అందరికీ ఒక లక్షా56 వేల రూపాయలు అక్షరాల బ్యాంకులో వారి ఖాతాల్లో పడ్డాయి అంటే ఆ కుటుంబం ఉంటుందో ఎంత సంతోషం ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. దాదాపు ప్రతి ఇంట్లో అమ్మ ఒడి పథకంతో సంక్షేమ నిధులు జమ అయిన విషయం మరిచిపోక ముందే మరల కేవలం మూడు ఐదు రోజుల యోదిలో రైతులకు కూడా అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రధాని మోడీ ప్రకటించిన సీఎం కిసాన్ పథకం తో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా 5000 కలిపి మొత్తం 7000 జమ చేసేందుకు రంగం సిద్ధం అయింది. మరోవైపు జూలై నెలలోనే మహిళలకు పథకం అమలు చేసేందుకు చేస్తున్నట్లు సమాచారం. ఆడబిడ్డ నిధి కింద 18 సంవత్సరాలు నిండిన 59 ఏళ్లలోపు వయసు ఉన్న మహిళలకు 18000ఆర్థిక సహాయం అందించేందుకు అవసరమైన నిధుల సమీకరణలో చంద్రబాబు నిమగ్నమైనట్లు ఉన్నత స్థాయి వర్గాల ద్వారా సమాచారం అందింది. అలాగే ఆగస్టు నెలలో మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కూడా అమలు చేసేందుకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం విధాన ప్రకటన చేసింది. దీంతో కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు దాదాపు అన్ని అమలు చేసినట్లే అవుతుంది. ఆ తర్వాత ప్రతిపక్ష పార్టీలు ఏమి మాట్లాడినా నాలుక మందం భావించాల్సి వస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు అంటే సూపర్ సిక్స్ పథకాల అమలుపై ఆయన ఎంత చిత్తశుద్ధితో నిర్దిష్టంగా అమలు చేయడంలో ఎంత అంకితభావంతో వ్యవహరించారో అర్థం చేసుకోవచ్చు.

# ఆసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే చర్యలు తప్పవు



## పులివెందుల అర్బన్ సిఐ చాంద్ బాషా

# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి..

వైయస్సార్ కడప జిల్లా, జూన్ 15:

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించిన మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని డీఆర్వో విశ్వేశ్వర నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని డిఆర్వో కోరారు.

**..సభాభవన్ లో పిజిఆర్ఎస్ నిర్వహణ.. :**

ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (శిబిళిళీ) ను ఈ సోమవారం సభాభవన్ లో నిర్వహిస్తున్నట్లు డీఆర్వో విశ్వేశ్వర నాయుడు తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు ..నమోదు చేసుకోవడానికి . (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చును "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (శిబిళిళీ)" అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు...

అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారు

- **నేడు సభాభవన్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ నిర్వహణ..**
- **.ప్రతి సోమవారం ఉదయం 9.30 నుంచి 10 గంటల వరకు డయల్ యువర్ కలెక్టర్..**
- **ఫోన్ చేయవలసిన ల్యాండ్ లైన్ నెం.08562244437..**
- **డీఆర్వో విశ్వేశ్వర నాయుడు..**

## హామీల అమలు తీరుపై సమాధానం చెప్పని వరద

- అసాంఘిక కార్యక్రమాలపై ప్రశ్నించిన వారిపై కేసులా మాజీ
- ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



## డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి వైద్య, సామాజిక సేవకు గుర్తింపు

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది నారాయణ రెడ్డి**



# స్టాప్ డైయేరియ కాంపెయిన్ ను విజయవంతం చేద్దాం. డి. ఎమ్. హెచ్. ఓ. డాక్టర్ ఉషశ్రీ

రాయచోటి జూన్ 15 ప్రభాతవార్త

స్టాప్ డైయేరియా (అతిసారా ను నిలిపేద్దాం )స్పెషల్ కాంపెయిన్ ను విజయవంతం చేద్దామని అన్నమయ్య జిల్లా డి. ఎమ్. హెచ్. ఓ. డాక్టర్ ఉషశ్రీ అన్నారు. డి. ఎమ్. హెచ్. ఓ. డాక్టర్ ఉషశ్రీ మాట్లాడుచు ఈనెల 16 వ తేదీ నుండి జులై 31వ తేదీ వరకు స్టాప్ డైయేరియా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అన్నారు. 2025సంవత్స రమునకు 5సంవత్సరాల లోపు పిల్లల మరణాలు 1000సజీవ జననాలకు 23 కు తగ్గించడమే జాతీయ ఆరోగ్య పాలసీ ప్రధాన లక్ష్యం అన్నారు."రోజుకు మూడు లేదా నాలుగు సార్లు పలుచగా నీళ్ల మాదిరిగా విరోచనాలు అయితే దానిని అతిసారా వ్యాధి "అంటారు. వీలైనంత వరకు అతిసారా వల్ల సంభవించే మరణాలను ఓ. ఆర్. ఎస్ మరియు జింక్ చికిత్స తో పాటుగా సరిపడా పౌష్టికాహారం తీసుకోవడం తో నివారించవచ్చు. స్టాప్ డైయరియా ప్రోగ్రామ్ ముఖ్య లక్ష్యం అతిసారా తో ఏ ఒక్క మరణం జరగకుండా చేయడం. అందుకోసం ఓ. ఆర్. ఎస్ మరియు జింక్ కవరేజ్ ను పెంచడం,




పట్టణ మురికి వాడలు, కరువు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలు, తొందరగా వ్యాధులకు గురి అయ్యే వర్గాల పై ప్రత్యేక నిఘా ఉంచడం. ఓ. ఆర్. ఎస్ మరియు జింక్ అందుబాటులో ఉంచుకోవడం, నిర్జలీకరనను ప్రమాధాకరంగా మారకుండా చూడటం, ఐ. ఈ. సి కార్యక్రమాలు విశ్రుతపరచడం మరియు అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించడం అనే వ్యూహాలతో ముందుకు పోవడం. ఈ కాంపెయిన్ లో ఆశా కార్యకర్తలు ఐదు సంవత్సరాల లోపు ఉన్న పిల్లల ను గుర్తించి వారి ఇంటికి వెళ్లి ఓ. ఆర్. ఎస్ మరియు జింక్ ను అందచేయడం జరుగుతుంది. అవి ఎప్పుడు వాడాలి, ఎలా వాడాలని అవగాహన కల్పించడం జరుగుతుంది.చేతుల శుభ్రత పై అవగాహన కల్పిస్తూ మరుగుదొడ్లు వాడకం వల్ల లాభలు తెలియచేస్తారు. ఓ. ఆర్. ఎస్. ద్రావణం తయారు చేసి చూపించడం జరుగుతుంది. ఐదు సంవత్సరాల లోపు పిల్లలు ఉన్న ఇంటికి రెండు ఓ. ఆర్. ఎస్ పాకెట్స్, 14జింక్ మాత్రలు, కరపత్రం ఇవ్వడం జరుగుతుంది. ప్రతీ రోజూ నివేదిక వారి ఏ. ఎన్. ఎమ్ లేదా సి. హెచ్. ఓ కు ఇవ్వడం జరుగుతుంది అన్నారు. కావున స్టాప్ డైయరియా కార్యక్రమం లో అన్ని శాఖల సిబ్బంది ఆరోగ్య, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, విద్యా శాఖ, పంచాయతీ రాజ్ పాల్గొని మరియు ప్రజలు అవగాహన కార్యక్రమాలలో విరివిగా పాల్గొని విజయవంతం చేయాలని అతిసారా వల్ల చనిపోయేఐదుసంవత్సరాల లోపు పిల్లల మర ణాలను సున్నా కు తెచ్చేవిదంగా అంకితం అవు దామని డాక్టర్ ఉషశ్రీ పిలుపునిచ్చారు. అతిసారా తో జరిగే పిల్లల మరణాలను నివారిద్దాం స్టాప్ డైయేరియా ను విజయవంతం చేద్దాం.

# గిరిజనుల అభ్యున్నతికి ఏపీవైజిపిఎస్ ఎస్ కృషి రాష్ట్ర అధ్యక్షుడు ఆవుల మల్లికార్జున

మదనపల్లి క్రైమ్, జూన్ 15 ప్రభాతవార్త.

గిరిజనుల అభ్యున్నతి కోసం ఆంధ్ర ప్రదేశ్ ఏకలవ్య గిరిజన పరిరక్షణ సేవా సంఘం ( ఏపీవైజిపిఎస్ ఎస్) కృషి చేస్తుందని రాష్ట్ర అధ్యక్షుడు ఆవుల మల్లికార్జున తెలిపారు. ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆంధ్రప్రదేశ్ ఏకలవ్య గిరిజన పరిరక్షణ సేవా సంఘం నూతన అన్నమయ్య జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా పేద బాలకృష్ణ, ఉపాధ్యక్షుడు రాయచోటి రాజబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా పోలూరు రమేష్, ప్రధాన కార్యదర్శిగా కోనేటి రామాంజనేయులు, కోశాధికారి ముంగా వెంకటనారాయణ, జాయింట్ సెక్రటరీగా బేసి ఆంజనేయులు, యూత్ ప్రెసిడెంట్ గా మల్లి శ్రీహరి, లీగల్ అడ్వైజర్ మల్లెల శ్రీనివాసులు, మీడియా కన్వీనర్ సాయికిరణ్, మదనపల్లె మండల అధ్యక్షుడు వెంకటగిరి నారాయణ, కురబలకోట మండల అధ్యక్షుడు గానిగిరి వెంకటరమణ, రామసముద్రం మండల అధ్యక్షుడు జి.గుర్రప్ప లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆవుల మల్లికార్జున మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజనులు ఎంతో వెనకబడి ఉన్నారని, వారిని అభివృద్ధి పథంలో నడిపిస్తూ చైతన్య పరిచేందుకు మా సంస్థ పనిచేస్తుందన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలు గిరిజనులకు సకాలంలో అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా అన్ని రంగాల్లో వెనుకబడిన గిరిజనులను తమ సంస్థ ద్వారా చైతన్యపరిచి అన్ని రంగాల్లో రాణించేలా ప్రతి గ్రామంలోనూ పర్యటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏఐఎస్ టిఈఏ అన్నమయ్య జిల్లా ప్రెసిడెంట్ పోలూరి గోపాల్, నాగేశ్వరరావు, రామచంద్ర, సురేంద్రబాబు, వీర నాగయ్య, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.




# హామీల అమలు తీరుపై సమాధానం చెప్పని వరద

### అసాంఘిక కార్యక్రమాలపై ప్రశ్నించిన వారిపై కేసులా మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు జూన్ 15 ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల హామీల అమలు తీరు అసంపూర్ణం అన్నదానిపై స్పష్టమైన సమాధానం చెప్పని ఎమ్మెల్యే వరద రాజుల రెడ్డి ప్రొద్దుటూరులో యదేచ్ఛగా జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలపై వైసీపీ నాయకులు ప్రశ్నిస్తే వారిపై కేసులు నమోదు చేస్తారా అని మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం తన నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రశ్నించిన వారిపై అప్రజాస్వామిక అసభ్యకర వ్యాఖ్యలు చేయడం వరదకు తగదు అన్నారు. ఇప్పటికైనా వరద అలాంటి వ్యాఖ్యలను విరమించుకోవాలని



సూచించారు. గత ఎన్నికలలో తనపై అసాంఘిక కార్యక్రమాలు (ప్రోత్స హిస్తున్నాడ ని నిర్వహిస్తున్నాడని ఎన్నో విమర్శలు చేసి టిడిపి అధికారంలోకి వస్తే అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కు పాదం మోపుతానని గద్దెనెక్కిన ఎమ్మెల్యే వరద రాజుల రెడ్డి ప్రస్తుతం ప్రొద్దుటూరులో జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాలపై సమాధానం చెప్పాలన్నారు. నిత్యం నీతివంతమైన పాలన అందిస్తానని తాను నీతిమంతుడునని చెప్పుకునే వరద తన అనుచరులే అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని ఎలాంటి అసభ్యకర వ్యాఖ్యలు లేకుండా ప్రజాస్వామ్య బద్ధంగా సోషల్ మీడియా ద్వారా వైసిపి ప్రశ్నిస్తే వారిపై కేసులు నమోదు చేసి వేధిస్తారా అని నిలదీశారు. ప్రొద్దుటూరులో విచ్చలవిడిగా క్రికెట్ బెట్టింగ్ మట్కా గుట్కా లాంటి సాంఘిక కార్యక్రమాలు జరగడం లేదా అని ప్రశ్నించారు. నీతి నిజాయితీ పరుడునని పదేపదే చెప్పుకుంటున్నా ఎమ్మెల్యే వరదరాజు రెడ్డి కుటుంబ సభ్యులు చేస్తున్న అవినీతి కార్యక్రమాలు కనపడలేదా అని ప్రశ్నించారు. వరద అవినీతికి సంబంధించిన ఆధారాలు ఇప్పటికే పలుసార్లు ప్రజలకు వివరించామని తెలిపారు. అయినా ఎమ్మెల్యే వరద నీతి నిజాయితీ గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రధానంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలు తీరుపై గత మీడియా సమావేశంలో తాను చేసిన విమర్శలకు సరైన సమాధానం చెప్పలేదని విమర్శించారు. ఇప్పటికైనా హామీల అమలు తీరుపై చేసిన విమర్శలకు ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మండలాధ్యక్షులు సానబోయిన శేఖర్ యాదవ్ కౌన్సిలర్లు వరికూటి ఓబులరెడ్డి గుర్రం లావణ్య భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి మరియు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# నిబంధనల పేరుతో తల్లికి వందనం కోతలు వద్దు

## డివైఎఫ్ఐ డిమాండ్

బద్వేల్ అర్బన్ జూన్ 15 ప్రభాతవార్త:

2025 జూన్ 15వ తేది నాడు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎటువంటి నిబంధనలు లేకుండా తల్లికి వందనం పథకాన్ని వర్తింపచేయాలని కోరుతూ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ తెలుగుదేశం కూటమి ఎన్నికల్లో వాగ్దానం చేసినట్లుగా"తల్లికి వందనం" నగదును అర్హులైన విద్యార్థులందరికీ నిబంధనలు సడలించి తల్లుల ఖాతాల్లో జమ చేయాలని,అడ్డ గోలు నిబంధనలతో దాదాపు 9 లక్షల కుటుంబాలకు అన్యాయం జరిగే అవకాశం ఉంది. ఆదాయ పరిమితిని సడలించి గ్రామాల్లో 2.5 లక్షలు, పట్టణాల్లో 3 లక్షల లోపు ఆదాయం ఉన్న కుటుంబాలన్నింటినీ తల్లికి వందనం వర్తింపజేయాలని, ఆదాయంతో నిమిత్తం లేకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే వారందరికీ పథకాన్ని వర్తింపజేయాలని, ఈ విద్యా సంవత్సరం ఒకటో తరగతి, ఇంటర్‌లో అడ్మిషన్లు అయిన వెంటనే వారికి కూడా నగదు చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. స్కీం



వర్కర్స్, వివిధ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కూడా ఈ పథకాన్ని వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం విధించిన షరతులను నాడు విమర్శించిన కూటమి నేతలు నేడు అంతకుమించిన షరతులు పెట్టి లబ్దిదారులతోపాటు నగదును కూడా తగ్గించడం సరికాదు. రూ.15,000 వేలు నేరుగా తల్లులకు చెల్లిస్తామని, ఇప్పుడు రూ.2,000 మినహాయించారు. కుటుంబంలో ఎంతమంది పిల్లలున్నా ఇస్తామని చెప్పి, ఫీజు రీఎంబర్స్‌మెంట్ పొందుతున్న కుటుంబంలోని విద్యార్థులకు ఈ పథకం అమలు కాకుండా మినహాయించడం హామీ ఉల్లంఘనే. ఇంత వరకు ఫీజురియంబర్స్‌మెంట్ ఎవరికీ ఇవ్వకుండానే ఆ పేరుతో తల్లికి వందనంపై కోత విధించడం అన్యాయం. విద్యాహక్కు చట్టం కింద ప్రైవేట్ స్కూళ్లలో చదువుతున్న వారి తల్లులకు కాకుండా నేరుగా స్కూళ్ల మేనేజ్‌మెంట్‌ల ఖాతాలకు చెల్లించడం ప్రభుత్వ విద్యను దెబ్బతీయడమే. గ్రామ వార్డు సచివాలయాలలో వచ్చే ఫిర్యాదులను సత్వరం పరిష్కరించి అర్హులందరికీ ఈ పథకం అమలు చేయాలని డివైఎఫ్ఐ గా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి షేక్ ఆదిల్ భాష, రూరల్ అధ్యక్షులు ముడమాల ఓబుల్ రెడ్డి పాల్గొన్నారు.

# శరత్ కుమార్ రాజును సత్కరించిన ఆంధ్రప్రదేశ్ క్షత్రియ ఫెడరేషన్

( అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)

ఆంధ్రప్రదేశ్ క్షత్రియ ఫెడరేషన్ సమావేశము భద్రాచలం లోని క్షత్రియ భవన్ లో ఆదివారం జరిగినది. ఫెడరేషన్ చైర్మన్ వెంకటపతీ రాజు (పెద్దబాబు )భద్రాచలం, శ్రీరామ టెంపుల్ మాజీ ఈఓ మరియు క్షత్రియ అసోసియేషన్ అధ్యక్షులు రామకృష్ణమరాజు. సెకండ్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ కి రాజంపేట నుండి శరత్ కుమార్ రాజు చేజర్ల సుబ్రహ్మణ్యం రాజు, శివరామరాజు, మోహన్ రాజు, తిరుపతి నుండి కోనేటిరవిరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శరత్ కుమార్ రాజును ఆంధ్రప్రదేశ్ క్షత్రియ ఫెడరేషన్ ఘనంగా సత్కరించింది. ఈ సందర్బంగా శరత్ కుమార్ రాజు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రము లలో ఉన్న క్షత్రీయుల ందరు ఒకటి గా ఉండాలని, పేదలు గా ఉన్న క్షత్రియులను మన సంఘాల ద్వారా వారికి కావలసిన సదుపాయాలు కల్పించాలని సూచించారు. పేద విద్యార్థులకు స్కాలర్ షిప్ లు ఇచ్చి వీరిని చదివించాలన్నారు. ఈ సందర్భంగా శరత్ కుమార్ రాజుతో పాటు సుబ్రహ్మణ్యరాజు రవిరాజు శివరామరాజు, మోహన్ రాజు వీరందరిని ఘనంగా దుషశాలువాలతో సన్మానించి భద్రాచల శ్రీరాముని యొక్క కాన్షియపు ప్రతిమను బహుకరించారు.



## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

రాయచోటి జూన్ 15 ప్రభాతవార్త

సూపర్ సిక్స్ పథకాల అమల్లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట నిలబెట్టుకుని తల్లికి వందనం డబ్బులు వేయడంతో విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని దీంతో ఆయన చిత్రపటానికి మండిపల్లి భవన్ నందు పులా భిషేకం చేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మాత్యులు శ్రీ మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో రాయచోటి నందలి మండిపల్లి భవన్ నందు తల్లికి వందనం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం దిగ్విజయంగా అమలు చేసినందుకు గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు కి అలాగే గౌరవ విద్యాశాఖ మాత్యులు శ్రీ నారా లోకేష్ గారికి అభినందనలు తెలియజేయడమైనది ఈ కార్యక్రమంలో నోబుల్ టీచర్ అసోసియేషన్ (విగితి)చిత్తూరు జిల్లా అధ్యక్షులు జయప్రకాష్ నాయుడు రాష్ట్ర బాధ్యులు సురేష్ కుమార్ అన్నమయ్య జిల్లా బాధ్యులు కులశేఖర్ రెడ్డి ,రమేష్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు కొండూరు శ్రీనివాసరాజు నోబుల్ టీచర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు



## సమస్యలు గ్రీవెన్స్ లో తన దృష్టికి తెస్తే అప్పటికప్పుడే పరిష్కారానికి కృషి

దాసరిపల్లి జయచంద్రారెడ్డి.

తంబళ్లపల్లె జూన్ 15 ప్రభాతవార్త ః తంబళ్లపల్లె నియోజకవర్గం లోని ఆరు మండలాల కు చెందిన ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి సోమవారం మొలకలచెరువు టిడిపి ప్రధాన కార్యాలయంలో ఉదయం 10 గంటలకు జరిగే గ్రీవెన్స్ కార్యక్రమానికి తరలి రావాలని తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన ఓ ప్రకటనలో నేటి కూటమి ప్రభుత్వంలో మంజూరైన అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందకపోయినా, రైతుల భూ రీసర్వే సమస్యలు, స్థానికంగా ప్రజలకు ఏర్పడుతున్న సమస్యలు గ్రీవెన్స్ లో తన దృష్టికి తెస్తే అప్పటికప్పుడే పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తంబళ్లపల్లె నియోజకవర్గం లోని ప్రజల సమస్యల పరిష్కారం ధ్యేయంగా గ్రీవెన్స్ కార్యక్రమం జరుగుతోందని నియోజకవర్గంలోని ప్రతి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు ప్రజల సమస్యలపై దృష్టి సారించి పరిష్కారానికి వారిని గ్రీవెన్స్ కార్యక్రమానికి హాజరయ్యేలా చైతన్య పరచాలన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు.ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్ కు తరలిరండి.



## ప్రతిభా పురస్కారాలు విద్యార్థుల ఉన్నతికి దిక్సూచి లాంటివి.. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్..

కడప కార్పొరేషన్ జూన్ 15 ప్రభాతవార్త:

ప్రతిభా పురస్కారాలు విద్యార్థుల ఉన్నతికి దిక్సూచిలా ఉపయోగ పడతాయని, వారిలో నూతనోత్సాహాన్ని పెంపొందిస్తాయని కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. ఆదివారం కడప పాత రిమ్స్ లోని బీసీ భవన్ లో జరిగిన తొగటవీర క్షత్రియ కుల పదవ తరగతి విద్యార్థుల ప్రతిభా పురస్కారాల కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు నగదు పురస్కారాలు, మెడల్స్, ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులంలో ఉన్న వెనుకబాటుతనాన్ని, పేదరికాన్ని, అసమానతలను తొలగించే విధంగా ప్రతిభా పురస్కారాలను అందజేసి ప్రోత్సహించడం అభినందనీయం అన్నారు. విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకొని కులానికి, సమాజానికి ఉపయోగపడినప్పుడే జీవితానికి నిజమైన సార్థకత సిద్ధిస్తుందన్నారు. విద్యను అభ్యసించి దేశం గర్వించే స్థాయికిచేరుకోవాలన్నారు. తొగట వీర క్షత్రియ సంక్షేమ సంఘం కడప నగర శాఖ అధ్యక్షులు కళ్యా సుధాకర్, ప్రధాన కార్యదర్శి పల్లా నరసింహారావు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా సంఘం తరఫున విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేస్తూ వారిలో దాగివున్న నిగూఢమైన శక్తిని వెలికి తీసే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఈ సంవత్సరం 71 మంది విద్యార్థులకు నగదు పురస్కారాలు మెడల్స్ ప్రశంసా పత్రాలు జ్ఞాపికలు అందజేసి కొత్త ఉత్సాహాన్ని నింపామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పు శంకర్, జిల్లా సంఘం నాయకులు బండారు సూర్యనారాయణ, కుండా భాస్కర్, కడప నగర శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉమ్మడిశెట్టి సుబ్రమణ్యం, కోశాధికారి టేకూరి సుదర్శన్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పల్లా మురళీ కృష్ణయ్య, ఉపాధ్యక్షులు చౌడం సూరిబాబు, గౌరవ అధ్యక్షులు పల్లా బాలచౌడన్న, సుంకర రామచంద్రుడు, సంగినాదం ఆంజనేయులు,గోవిందు నాగరాజు, సిఆర్ఐ సునీల్ జయంత్, బొమ్మిశెట్టి చంద్రశేఖర్, డాక్టర్ చౌడం వెంకటేష్, బొలిశెట్టి వెంకటస్వామి, దొండ్ల వెంకటరమణ, కాల్వ వాగేష్ పాల్గొన్నారు.



## గంగాభవాని అమ్మవారిని దర్శించుకున్న వెంకటగిరి శాసనసభ్యులు

సిద్ధవటం జూన్ 15 ప్రభాతవార్త:

సిద్ధవటం మండలం మాధవరం 1 గ్రామపంచాయతీ బంగారు పేట గ్రామంలో వెలసిన శ్రీ గంగా భవాని అమ్మవారిని పద్మశాలి డైరెక్టర్ శ్రీరాందాస్ గంగాధర్ ఆహ్వానం మేరకు ఆదివారం నాడు తెలుగుదేశంపార్టీ వెంకటగిరి నియెజక వర్గ శాసన సభ్యులు కురుగుండ్ల రామక్రిష్ణ తిరుపతి పార్లమెంటు వాణిజ్య అదికార ప్రతినిధి పునుగోటి విశ్వనాధం (మురుగ) శ్రీ గంగాభవాని అమ్మవారిని దర్సించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అమ్మవారితీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం మాధవరం1 గ్రామంలోని పలువురు పద్మశాలి నాయకులను కలిసి పలు రాజకీయ అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి డైరెక్టర్ శ్రీరాందాస్ గంగాధర్, ప్రముఖ పారిశ్రామిక వేత్తలు సామల లక్ష్మి పతి, జానపాటి మురళి, టిడిపి నాయకులు మేరువ యానాదిరావు, పుత్తా శివానంద అణమల అయ్యప్ప , చింతగింజల సుధ, అవ్వారు రవిశంకర్, ఉప్పల రామ క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నిరాడంబరంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు


రాయచోటి జూన్ 15 ప్రభాతవార్త వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి జన్మదినాన్ని ఆదివారం నియోజకవర్గం వ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు నిరాడంబరం గానిర్వహించారు.ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించగా, మొక్కలు నాటడం, రక్తదాన శిబిరాలు, ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.అలాగేవైఎస్ఆర్ సిపి శ్రేణులు శ్రీకాంత్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని పలు ప్రాంతాల్లో కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. నియోజక వర్గ అభివృద్ధికి శ్రీకాంత్ రెడ్డి చేసిన సేవలను కొనియాడుతూ వైఎస్ఆర్ సిపి నాయకులు, కార్యకర్తలు,ప్రజలు శ్రీకాంత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.వైఎస్ఆర్ సిపి మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్ ఆధ్వర్యంలో పట్టణంలో వెయ్యి మందికి పైగా పేదలకు అన్నదానం నిర్వహించారు.



## వేంపల్లి మండల టిడిపి పరిశీలకులుగా నల్లబోతుల నాగరాజు

ప్రొద్దుటూరు జూన్ 15 ప్రభాతవార్త

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ వేంపల్లి మండల పరిశీలకులుగా ప్రొద్దుటూరుకు చెందిన రాష్ట్ర బోయ వాల్మీకి అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజును టిడిపి కేంద్ర పార్టీ కార్యాలయం నియమించింది. 2024 26 కు సంబంధించిన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు మరియు కమిటీ నియామకాల నిమిత్తం పరిశీలింపులను నియమించినట్లు తెలుస్తోంది. మండల పట్టణ పరిశీలకులుగా నియమించిన వారి విధివిధానాలను పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటించింది. పార్టీ నిర్దేశించిన తేదీలలో కేటాయించిన మండలానికి వెళ్లి సమావేశాన్ని నిర్వహించి అధ్యక్ష మరియు ప్రధాన కార్యదర్శి స్థానాలకు ప్రతిపాదనలు తీసుకొని కేంద్ర పార్టీ కార్యాలయానికి నివేదికలు పంపించడమే కాకుండా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు పోటీపడే అభ్యర్థుల పై అభిప్రాయ సేకరణ చేయాల్సి ఉంటుంది ఇవే కాకుండా ఈ ఎన్నిక ప్రక్రియలో పార్టీ కార్యాలయం నుంచి ఇచ్చిన బుక్లెట్లోని విధివిధానాలను కచ్చితంగా పాటించాల్సి ఉంటుందని కేంద్ర పార్టీ కార్యాలయం ప్రకటించింది. ఇలాంటి ఎన్నికలు నిర్వహించేందుకు ఎంతో ప్రతిష్టాత్మకమైన దేవేంద్ర నియోజకవర్గంలోని వేంపల్లి మండలానికి టిడిపి యశిల కార్యకర్తగా ఉండి అధిష్టానం గుర్తింపు పొంది రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ గా ఎదిగిన నల్ల బోతుల నాగరాజును నియమించడం పట్ల ఆయన అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నల్ల బోతుల నాగరాజు తో పాటు ప్రొద్దుటూరు చెందిన మరో ఇద్దరిని పరిశీలములుగా నియమించింది. పెద్దముడియం మండల పరిశీలకులుగా చింతకుంట కుతుబుద్దీన్, తొండూరు మండల పరిశీలకులుగా తాటి శ్రీనివాసుల యాదవ్ ను నియమించింది.



# వివాహ వేడుకల్లో పాల్గొన్న అతి కారి కృష్ణ..

సిద్ధవటం జూన్ 15 ప్రభాతవార్త:

సిద్ధవటం గ్రామానికి చెందిన జనసేనమైనారిటీ నాయకుడు ఆరిఫ్ తమ్ముడు షేక్ జాఫర్ వివాహానికి జనసేనరాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతి కారి కృష్ణ హాజరై వధూవరులను ఆశీర్వదించారు ఈ వివాహ వేడుకలకు అతి కారి చిన్న వెంకటయ్య రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షుడు పూత్తరామచంద్రయ్య సిద్ధవటం సర్పంచ్ ప్రతినిధి భవనాసి ఓబులయ్య విజయ్ గౌస్ బాషా మీసేవ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు



## లక్ష్యయ కార్డియాక్ లో 50వ ఉచిత వైద్య శిబిరం



ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 15 ప్రభాత వార్త : ప్రతి నెల మూడవ ఆదివారం నాడు ప్రొద్దుటూరు పట్టణంలో ఉన్న **లక్ష్యయ**హాస్పిటల్ నందు పేద ప్రజల కోసం ఉచిత కంటి మరియు గుండె జబ్బుల వైద్య శిబిరం నిర్వహిస్తామని డాక్టర్ పాతకోట శ్రీనాథ్ రెడ్డి,డాక్టర్ హరిత తెలిపారు.ఆదివారం నాడు 50వ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా డాక్టర్ పాతకోట శ్రీనాథ్ రెడ్డి 48 మంది రోగులను ఉచితంగా పరీక్షించి వీరిలో 24 మందికి ఉచితంగా ఇసిజి మరియు 7 మందికి ఉచితంగా గుండె స్కానింగ్ చేసి రోగులకు తగు చికిత్స, సూచనలు ఇచ్చారు.డాక్టర్ హరిత 34 మంది రోగులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి,వారికి తగు చికిత్స,సూచనలు అందించారు.

## లంకమల, అటవీ, సమస్యాత్మక, ప్రదేశాలలో కూంబింగ్,

సిద్ధవటం జూన్15 ప్రభాతవార్త
లంకమల, అభయారణ్యం లోని, సమస్యాత్మక, అటవీ ప్రదేశాలలో, కూంబింగ్, నిర్వహించినట్లు, సిద్ధవటం, రేంజర్, బి కళావతి తెలిపారు సిద్ధవటం అటవీ శాఖ కార్యాలయంలో ఆదివారం ఆమె మాట్లాడుతూ, కడప, డీఎఫ్ఓ, వినీత్ కుమార్ ఆదేశాలతో ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని రోళ్ళబోడు, గొల్లపల్లి, సిద్ధవటం ఫారెస్ట్ బీట్లలో, సమస్యాత్మక అనుమానిత అటవీ ప్రదేశాలలో కూమింగ్ నిర్వహించామన్నారు, అటవీ ప్రాంతంలోని సమీప గ్రామాల్లో ఎవరైనా అనుమానిత వ్యక్తులు, కనబడితే వెంటనే అటవీ శాఖ, అధికారులకు, సమాచారం తెలపాలన్నారు, అటవీ సంపద కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు, ప్రపంచంలోనే అత్యంత, విలువైన ఎర్రచందనం, ఇతర దేశాలకు, తరలకుండా, కాపాడుకోవాల్సిన బాధ్యత, మనపై ఉందని గుర్తె ర గాలన్నారు, అటవీ ప్రాంతాలు ఆనుకొని, ఉన్న పంట పొలాల్లోకి, వన్యప్రాణులు సంచరిస్తే, ఎటువంటి ప్రాణహాని, తలపెట్టకుండా గ్రామస్తులు వెంటనే తమకు సమాచారం ఇవ్వాలన్నారు ఈ కార్యక్రమంలో, డిప్యూటీ ఫారెస్ట్ రేంజర్ ఓబులేసు, ఫారెస్ట్ బీట్, సహాయ బీట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## వివాహ వేడుకల్లో పాల్గొన్న అతి కారి కృష్ణ

సిద్ధవటం జూన్ 15 ప్రభాతవార్త

సిద్ధవటం గ్రామానికి చెందిన జనసేనమైనారిటీ నాయకుడు ఆరిఫ్ తమ్ముడు షేక్ జాఫర్ వివాహానికి జనసేనరాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతి కారి కృష్ణ హాజరై వధూవరులను ఆశీర్వదించారు ఈ వివాహ వేడుకలకు అతి కారి చిన్న వెంకటయ్య రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షుడు పూత్తరామచంద్రయ్య సిద్ధవటం సర్పంచ్ ప్రతినిధి భవనాసి ఓబులయ్య విజయ్ గౌస్ బాషా మీసేవ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు

## ..తిరుమల దేవస్థానం ఆధ్వర్యంలో సప్తగిరి గిరి ప్రదర్శన..

సుండుపల్లె, జూన్ 15, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ముడుంపాడు గ్రామం ఆరోగ్యపరంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు తిరుపతి తిరుమల దేవస్థానం వారి సప్తగిరి గిరి ప్రదర్శనలో భాగంగా దేవాలయాల సందర్శిస్తూ ఆరోగ్యపరంలో వెలసిన ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు సింహయ్య ఆది స్వామి వారి ఆధ్వర్యంలో హైదరాబాద్ మరియు బెంగళూరు నుంచి దాదాపుగా 150 మంది భక్తులు ఈ దేవాలయాన్ని సందర్శించడం జరిగినది. వచ్చిన స్వామివారి భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు ఇవ్వడం జరిగినదని ఆలయ అర్చకులు అమృనాయక్ తెలియజేశారు

## లంకమల, అటవీ, సమస్యాత్మక, ప్రదేశాలలో కూంబింగ్,

సిద్ధవటం జూన్15 ప్రభాతవార్త
లంకమల, అభయారణ్యం లోని, సమస్యాత్మక, అటవీ ప్రదేశాలలో, కూంబింగ్, నిర్వహించినట్లు, సిద్ధవటం, రేంజర్, బి కళావతి తెలిపారు సిద్ధవటం అటవీ శాఖ కార్యాలయంలో ఆదివారం ఆమె మాట్లాడుతూ, కడప, డీఎఫ్ఓ, వినీత్ కుమార్ ఆదేశాలతో ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని రోళ్ళబోడు, గొల్లపల్లి, సిద్ధవటం ఫారెస్ట్ బీట్లలో, సమస్యాత్మక అనుమానిత అటవీ ప్రదేశాలలో కూమింగ్ నిర్వహించామన్నారు, అటవీ ప్రాంతంలోని సమీప గ్రామాల్లో ఎవరైనా అనుమానిత వ్యక్తులు, కనబడితే వెంటనే అటవీ శాఖ, అధికారులకు, సమాచారం తెలపాలన్నారు, అటవీ సంపద కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు, ప్రపంచంలోనే అత్యంత, విలువైన ఎర్రచందనం, ఇతర దేశాలకు, తరలకుండా, కాపాడుకోవాల్సిన బాధ్యత, మనపై ఉందని గుర్తె ర గాలన్నారు, అటవీ ప్రాంతాలు ఆనుకొని, ఉన్న పంట పొలాల్లోకి, వన్యప్రాణులు సంచరిస్తే, ఎటువంటి ప్రాణహాని, తలపెట్టకుండా గ్రామస్తులు వెంటనే తమకు సమాచారం ఇవ్వాలన్నారు ఈ కార్యక్రమంలో, డిప్యూటీ ఫారెస్ట్ రేంజర్ ఓబులేసు, ఫారెస్ట్ బీట్, సహాయ బీట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## కళా జ్యోతి జాతీయ పురస్కారాలు అందుకున్న పీలేరు వాసులు

పీలేరు జూన్ 15 ప్రభాతవార్త :

ఉమ్మడి చిత్తూరు జిల్లా కేంద్రంగా ఆదివారం జరిగిన కళా జ్యోతి జాతీయ పురస్కారాల ప్రధనోత్సవంలో పలువురు పీలేరు వాసులు అవార్డులను అందుకున్నారు. ఆదివారం చిత్తూరు నాగయ్య కళాక్షేత్రంలో భారతీయ తెలుగు రచయితల సమాఖ్య, ఎంవి కేశవరెడ్డి స్మారక ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో "తెలుగు తేజాలకు కళాభిషేకం" కళాకారుల సమ్మేళనం "కళాజ్యోతి జాతీయ పురస్కారాలు 2025 కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ హాస్యనటుడు, నటకిరీటి రాజేంద్రప్రసాద్, సినీగేయ రచయిత సుద్దాల అశోక్ తేజ, మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ మనవడు సుబ్రహ్మణ్యం శర్మ, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, ప్రముఖ రచయిత, వక్త డాక్టర్ నారాయణస్వామి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆహ్వాన కమిటీ అధ్యక్షులు ఎంవి శ్రీధర్ రెడ్డి, కార్యక్రమ నిర్వాహకులు మర్రిపూడి దేవేంద్ర రావు కవులు, కళాకారులకు పురస్కారాల ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పీలేరుకు చెందిన ప్రముఖ పద్య కవి జలకనూరి మురళీధర్రాజు, కవి సరస్వతి శ్రీరామరాజు, కళాకారుడు, ఉపాధ్యాయుడు బి. చంద్రశేఖర్, ప్రముఖ అంతర్జాతీయ బహుభాషా నాటక కళాకారుడు ఖాదర్ బాష షేక్, విశ్రాంత డిప్యూటీ తహశీల్దారు వెంకట శేషయ్యలు జాతీయ పురస్కారాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 250 మందికి పైగా కవులు, కళాకారులు పాల్గొన్నారు.

## వికసిత భారత్ సంకల్ప సభను జయప్రదం చేయండి..

సుండుపల్లె, జూన్ 15, ప్రభాతవార్త:
మండల పరిధిలో భారతీయ జనతా పార్టీ 11 ఏళ్ల ప్రభుత్వ పాలన బిజెపి సారధ్యం లో మన ప్రధానమంత్రి మోదీ ప్రభుత్వ సంకల్పం తో వికసిత్ భారత్ సంకల్ప సభ 16 తేదీ సాయంత్రం 5 గంటలకు మండల పరిధిలోని నాలుగు రోడ్ల కూడలి నందు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు రమణగౌడ్ ఆద్వర్యంలో జరుగును. దీనికి ముఖ్య అథిదిగా మరియు వక్తగా అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్, మరొక అథిదిగా రాజంపేట అసెంబ్లీ కన్వీనర్ రామ జగదీష్ స్వామి పాల్గొంటారని సభను జయప్రదం చేయవలసిందిగా మండల ప్రజలకు తెలియజేయడమైనది.

## మిట్స్ కు త్రిబుల్ ఎ రేటింగ్

మదనపల్లి, జూన్ 15 ప్రభాతవార్త

మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మదనపల్లి కు జాతీయ స్థాయి లో టాప్ 20 కళాశాల గా ఏ.ఏ.ఏ (తితితి) రేటింగ్ లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి యువరాజ్ అన్నారు. జాతీయ స్థాయిలో యెన్.పీ.టి.ఈ.ఎల్ వారు ఆన్లైన్ లో జనవరి ఏప్రిల్ 2025 సెషన్ లో నిర్వహించిన పరీక్షలలో కళాశాల విద్యార్థులు మరియు అధ్యాపకులు మొత్తం 7108 సర్టిఫికెట్ కోర్సెస్ కు హాజరు కాగా అందులో 5747 ప్రతిభ కనపరిచి జాతీయ స్థాయి లో యెన్.పీ. టీ. ఈ. ఎల్ సర్టిఫికెట్ ను పొందడమే కాక, 200 మందికి గోల్డ్ రేటింగ్, సిల్వర్ 1191 మరియు ఎలైట్ 2419 కి లభించిందని అంతే కాకుండా కళాశాలకు తితితి రేటింగ్ తో పాటు టాప్ 20 లో మిట్స్ కళాశాల 13 వ ర్యాంక్ గా గుర్తింపు ను అందించినట్లు ఆయన అన్నారు. కళాశాల కు యెన్.పీ. టీ. ఈ. ఎల్ వారు అందించిన ఈ గుర్తింపుకు కృషి చేసిన విద్యార్థులు మరియు అధ్యాపకులు చేసిన కృషికి కలశాల కరెస్పాండెంట్ డాక్టర్ యెన్ విజయభాస్కర్ చౌదరి మరియు మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల విద్యార్థులు మరియు అధ్యాపకులు కు కృతజ్ఞతలు తెలిపారు.

## టమోటా మొక్కకు పక్షిగూడు

రామసముద్రం, జూన్ 15 ప్రభాతవార్త :

టమోటా మొక్కకు అరుదైన పక్షి సంతానోత్పత్తి చేసింది. ఏపుగా పెరిగిన టమోటా మొక్కకు, కట్టెకు మధ్యలో పక్షి నాలుగు పిల్లలకు జన్మనిచ్చింది. ఈ పిల్లలు చూడముచ్చటగా ఉన్నాయి. ఎంతో భద్రతగా గూడును తయారు చేసి అందులో గుడ్లుపెట్టడంతో అవి పొదిగి పిల్లలుగా మారాయి. రామసముద్రం పరిధిలో ఓ రైతుకు చెందిన టమోటా పొలంలో ఈ పక్షి గూడును రైతులు గుర్తించారు.

# టి. బి. రోగులకు పౌష్టికాహార కిట్లు పంపిణీ

పీలేరు జూన్ 15 ప్రభాతవార్త:

రెడ్డి సంక్షేమ సంఘం కలికిరి మండలం వారి సౌజన్యం తో కలికిరి మండలం లోని 15 మంది టి. బి. (క్షయ )వ్యాధిగ్రస్థులకు పౌష్టికాహార కిట్లు ఆదివారం మండల కేంద్రం లోని హోటల్ ధరణి ప్రాంగణం లో ఏర్పాటు చేసిన సమావేశం లో గౌరవాధ్యక్షులు ఆదినారాయణ రెడ్డి, అధ్యక్షులు పులి సత్యనారాయణ రెడ్డి, రాష్ట్ర అధికార భాషా సంఘం మాజీ అధ్యక్షులు వేంపల్లి అబ్దుల్ ఖాదర్ మరియు ఇతర సభ్యులు పంపిణీ చేశారు. ఒక్కో పౌష్టికాహార కిట్ లో బెల్లం కేజీ, శనగ గింజలు అరకేజి, గోధుమ పిండి రెండు కేజీలు, రాగి పిండి కేజీ, ఆయిల్ అర లీటరు, కంది పప్పు అరకేజి, శనగలు అరకేజి మొత్తం రు 500/విలువ గల సరుకులు ఒక నెలకు గాను ఇవ్వడం జరిగింది. ఇలా ఆరు నెలల పాటు ఇవ్వడం జరుగుతుంది అనీ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు పులి సత్యనారాయణ రెడ్డి అన్నారు. టి. బి. ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా 2027సంవత్సరానికి టి. బి. రహిత భారత్ నిర్మించాడానికి రెడ్డి సంక్షేమ సంఘం ఎల్లవేళలా సహకరిస్తు ఉంటుందని గౌరవాధ్యక్షులు ఆదినారాయణ రెడ్డి అన్నారు. వేంపల్లి అబ్దుల్ ఖాదర్ మాట్లాడుచు జబ్బు వచ్చిన తరువాత భాద పడికంటే వ్యాధి పట్ల అవగాహన కలిగి ముందు జాగ్రత్తలు పాట్నిచడం ముఖ్యమని అన్నారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ మాట్లాడుచు స్వచ్ఛందంగా టి. బి. రోగులకు పౌష్టికాహార చేయూత రెడ్డి సంక్షేమ సంఘం ఇవ్వడం అభినందనీయమని ఇలా దాతలు ముందుకు వచ్చి టి బి. రోగులను దత్తత తీసుకోవాలని పిలుపునిచ్చారు. టి. బి. పర్యవేక్షకులు నాగిరెడ్డి మాట్లాడుచు ప్రస్తుతం టి. బి. వ్యాధికి అన్ని రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు, చికిత్స పూర్తిగా ఉచితంగా అన్ని ప్రభుత్వ అస్పటల్ లో ఉన్నాయని ఎవ్వరు కూడా ప్రయివేట్ హాస్పిటల్ కు వెళ్లి డబ్బులు ఖర్చు పెట్టుకోరాదనీ అన్నారు. అనంతరం టి. బి. కరపత్రాలు రెడ్డి సంక్షేమ సంఘం వారు ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమం లో సి. హెచ్ ఓ కృష్ణ కుమారి, నాగవేణి, ఆశా కార్యకర్తలు మరియు టి. బి. రోగులు, ప్రజలు పాల్గొన్నారు.

## కార్మికుల పని గంటల పెంపుకు వ్యతిరేకంగా నిరసన
### 20న జిల్లా, మండల కేంద్రాల్లో ధర్నాలు
### ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

మదనపల్లె, జూన్ 15 ప్రభాతవార్త :

ఉద్యోగులు, కార్మికుల పనిపంటల పెంపును ఏఐటియుసి నాయకులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామంటూ ఈనెల 20న జిల్లా, మండల కేంద్రాల్లో ధర్నాలు చేయాలని ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఉపప్రధాన కార్యదర్శి సలీంబాషాలు తెలిపారు. ఆదివారం స్థానిక బి.కొత్తకోటలో ఏఐటియుసి అనుబంధ సంఘాల నాయకుల సమావేశం జరిగింది. మహిళలకు ఆర్టీసి ఉచిత ప్రయాణం స్వాగతించాల్సిన పథకం అన్నారు. దీంతో ఆటో కార్మికులకు జీవనోపాది సమస్య ఏర్పడుతుందన్నారు. ఆశ, అంగన్వాడీ స్కీమ్ వర్కర్లకు శ్రమకు తగ్గ వేతనం లభించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఉప ప్రధానకార్యదర్శి సలీంబాషా, ఆటో డ్రైవర్స్, వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి ముభారక్, ఏఐటియుసి తంబళ్ళపల్లె అధ్యక్షులు వేణుగోపాల్రెడ్డి, కార్పెంటర్ వర్కర్స్ యూనియన్అధ్యక్షులుబాలక్రిష్ణ, గఫూర్, చౌకత్, శ్రీనివాసులు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వెలుగుస్కూల్లో వయోవృద్ధుల వేధింపుల అవగాహన సదస్సు

మదనపల్లె, జూన్ 15 ప్రభాతవార్త :

మదనపల్లె మండలం కోళ్ళబైలు పంచాయితీ అమ్మచెరువు మిట్ట నందు గల వెలుగు సంస్థలో ఆదివారం వయో వృద్ధుల వేధింపుల అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా మదనపల్లె ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్జడ్జి బి.సుభాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్జి సుభాన్ మాట్లాడుతూ వెలుగు సంస్థలో ఉన్న వృద్ధులను వారి యోగ క్షేమాలను అడిగి తెలుసూకన్నారు. ఈ కార్యక్రమంలో మునిగోపాలక్రిష్ణ, సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మునిరత్నం, ధనలక్ష్మి, వెలుగు సెక్రటరీ ఉదయ్మోహన్రెడ్డి, కన్వీనర్ భాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ లీనాకుమారి, సోషల్ వర్కర్ గీత, వార్డెన్ స్వీటి, వృద్ధులు, చిన్నారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 12వ రోజు కార్మికులు సమ్మెలో మెకాళ్ళపై నిరసన

మదనపల్లె, జూన్ 15 ప్రభాతవార్త :

మదనపల్లె మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమ్మెలో భాగంగా 12వ రోజు ఆదివారం మోకాళ్ళపై నిలబడి నిరసన తెలిపారు. వారుమాట్లాడుతూ కార్మికులకు సమానపనికిసమానవేతనం కల్పించాలని, ప్రతి కార్మికునికి ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు అందజేయాలని, ఆప్కోనందు నాన్ పిహెచ్ వర్కర్స్ గా ఉన్న దాన్ని ఇంజనీరింగ్ కార్మికులుగా నమోదు చేయాలని తెలిపారు. న్యాయమైన డిమాండ్లను త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. డిమాండ్ల పరిష్కరించక పోతే ఈనెల 22నుండి పూర్తిగా విధుల బహిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ నాయకులు ఎస్కె.రెడ్డప్ప, నాగరాజు, కన్నయ్య, గోపాలక్రిష్ణ, ఇంజనీరింగ్ కార్మికులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్లు పై పోలీసులు పంజా.

తంబళ్లపల్లె జూన్ 15 ప్రభాతవార్త :
తంబళ్లపల్లె పోలీస్ స్టేషన్ ఎస్ఐగా పదవీ బాధ్యతలు చేపట్టిన 24 గంటలు గడవకనే ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి తన తడాఖా చూపి పేకాట స్థావరాలపై దాడి చేసి జూదరులను అరెస్టు చేసి శభాష్ అనిపించుకున్నారు. ఆదివారం మండలంలోని కోటకొండ పంచాయతీ మండెం వారి పల్లె కు సమీపంలోని చింత చెట్టు వద్ద జూద మాడుతున్నట్లు సమాచారం అందుకున్న ఎస్ఐ ఉమామహేశ్వర్ రెడ్డి తన సిబ్బందితో దాడి చేసి ఏడు మందిని అదుపులోకి తీసుకోగా ముగ్గురు పారిపోయారు. వారి వద్ద నుండి రూ 1,01,800 తోబాటు 5 మోటార్ బైకులు, పది సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు చోటు లేదని ఎక్కడైనా జూద గృహాలు, కోడి పందాలు, కర్ణాటక అక్రమ మద్యం, నాటు సారా అమ్మకాలపై తమ దృష్టికి తెస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## జేఈఈ లో ప్రవేశం సాధించిన ఆనాల నిఖిల.

చిట్వేలి, జూన్ 15, ప్రభాతవార్త:
దేశవ్యాప్తంగా ఉన్న వివిధ ఇంజనీరింగ్ కళాశాలల ప్రవేశానికి ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జాయింట్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ ( జేఈఈ) లో జనరల్ ఈడబ్ల్యుఎస్ కేటగిరి ద్వారా 2811 ర్యాంకు సాధించి గోవా రాష్ట్రం లోని ఐఐటి కళాశాల త్రిబుల్ ఈఈఈ లో చిట్వేలి మండలం, రాజుకుంట గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ కీర్తిశేషులు అనాల నరసింహులు కుమారుడు ఆనాల నరసింహ ప్రసాద్, లక్ష్మీదేవిల కుమార్తె నిఖిల రాయల్ ప్రవేశం పొందారు. తిరుపతి నారాయణ కాలేజీలో ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించి తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల సూచనలతో ఈ విజయాన్ని సాధించనని, ఉత్తమ ఇంజనీరింగ్ విద్యను అభ్యసించి తల్లిదండ్రుల ఆశయాన్ని తప్పకుండా చేరుకుంటానని విద్యార్థిని నిఖిల అన్నారు.

## రాయచోటి పరిశీలకులుగా రాష్ట్ర హాజ్ కమిటీసభ్యులు
### సీనియర్ నాయకులు
### పఠాన్ఖాదర్ఖాన్ నియామకం

మదనపల్లె, జూన్ 15 ప్రభాతవార్త :

రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ పరిశీలకులుగా రాష్ట్ర హాజ్ కమిటీ సభ్యులు, సర్పంచ్ల సంఘం రాష్ట్ర మాజీ కార్యదర్శి మదనపల్లెకు చెందిన పఠాన్ఖాదర్ఖాన్ నియమితులయ్యారు. ఆదివారం విలేకర్ల సమావేశంలో పఠాన్ఖాదర్ఖాన్ మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి తెలుగుదేశం పార్టీ మరింతగా బలోపేతం చేయడమే లక్ష్యంగా నియోజకవర్గ, మండల స్థాయి పరిశీలకులను నియమించడం జరుగుతోందన్నారు. తన నియామకంపై సిఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారాలోకేష్, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్యాదవ్, జిల్లా మంత్రి రామ్ప్రసాద్రెడ్డి, ఎమ్మెల్యే షాజహాన్బాషా, జిల్లా పార్టీ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్రాజులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అధిష్టానం నామీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధికి దోహదపడుతానని తెలిపారు. మంత్రి రామ్ ప్రసాద్రెడ్డి సూచనలు మేరకు రాయచోటిలో మంచి కమిటీలను నియమించడానికి చొరవ చూపిస్తామన్నారు.

## నాగర్పమ్మ సేవలో చమర్తి జగన్మోహన్ రాజు..

సుండుపల్లె, జూన్ 15, ప్రభాతవార్త :

మండల పరిధిలోని జి రెడ్డివారిపల్లి పంచాయతి కోనంకివారిపల్లె సమీపంలో నాగర్పమ్మ జాతర సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని కిరణ్ కుమార్ నాయుడు ఆహ్వా నం మేరకు విందు కార్యక్రమంలో పాల్గొన్న రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు మండలం లోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో టిడిపి నాయకులు పలు గ్రామాల సమస్యలు చమర్తి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వారి సమస్యలను సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి అధ్యక్షుడు కల్లెరెడ్డప్ప. శివర్మానాయుడు. సురేష్ నాయు డు. ఎల్వి రమణ. చంద్రమోళి. రమణ. టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## శిల్పారమంలో అలరించిన శాస్త్రీయ నృత్యాలు..

కడప కార్పొరేషన్ జూన్ 15 ప్రభాతవార్త:

మబ్బులు దోబూచులాడు సమయంలో చిన్న చిన్న చినుకుల మధ్య ఆదివారం కడప శిల్పారామంలో సాంస్కృతి కళా వేదిక మీద డ్రీం మీడియా వారి సహకారంతో కడప నగరానికి చెందిన మిను డాన్స్ అకాడమీ విద్యార్థి విద్యార్థులు శాస్త్రీయ నృత్య లు, పల్లె జానపదాలు, హిందీ సాంగ్ లతో ప్రేక్షకులను అలరించినాయి. పాటలు. గణనాయక, చూపులతో చంపకే, హిందీ పాటలు వీక్షకులను అలరించాయి. ఈ సాంస్కృతి కార్యక్రమాలను శిల్పారామం పరిపాలన అధికారి ఎస్.కృష్ణ ప్రసాద్ పర్యవేక్షించారు.

## కొమ్మ నాయన పల్లెలో తాగునీటి సమస్య పరిష్కారం

సిద్ధవటం జూన్ 15 ప్రభాతవార్త

సిద్ధవటం మండలం కొమ్మ నాయన పల్లి లో గత 15 రోజుల నుంచి తాగునీటితో ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గ్రామస్తులు ఏపీ పంచాయతీరాజ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య దృష్టికి తీసుకొని వెళ్లడంతో కొత్త మోటారు పైపులు 45000తీసుకుని వచ్చి బిగించడం అయినది గ్రామస్తుల తాగునీటి సమస్యను పరిష్కరించిన కుప్పాల వెంకటసుబ్బయ్యకుకు అభినందనలు తెలియజేశారు మా గ్రామంలో సిసి రోడ్లు వేపించమని గ్రామ ప్రజలు అడగడం జరిగింది సిసి రోడ్లు సాంక్షన్ అయినవి త్వరలో పనులు మొదలుపెట్టి పూర్తి చేస్తానని గ్రామ ప్రజలకు తెలియజేయడమైనది కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామంలో సమస్యలు పరిష్కారం అవుతున్నాయని వైసిపి ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో నేకనాపురం గ్రామ కమిటీ సభ్యులు పల్లె సుబ్బరాయుడు బాలకృష్ణ చంద్ర ఓబుల్ రెడ్డి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఉచిత మెగా మెడికల్ క్యాంప్ విజయవంతం

ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 15, ప్రభాతవార్త :

స్థానిక శ్రీనివాస నగర్ లోని నోకియా కేర్ ఆవరణంలో ఆదివారం అంజుమన్ అహలే ఇస్లాం పట్టణాధ్యక్షులు విఎస్ ముక్తియార్ ఆధ్వర్యంలో హోలిస్టిక్ హాస్పిటల్ వారు ఉచిత మెగా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ క్యాంపు నందు గుండె వైద్య నిపుణులు డాక్టర్ రాజశేఖర్ వర్మ, హరీష్ బాబు, ఎల్ ఎన్ రెడ్డి, జనరల్ వైద్య నిపుణులు డాక్టర్ నాగ శేఖర్ రెడ్డి పాల్గొన్నారు . ఈ కార్యక్ర మంలో ముక్తియర్ మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణంలో సుమారు పది ప్రాంతాలలో ఉచిత మెగా మెడికల్ క్యాంపులు నిర్వహించాలని అలాగే ఈ క్యాంపులు హాజరైన వ్యాధిగ్రస్తులకు వారికి ఈసీజీ, టు డి ఏకో, బిపి, షుగర్, గుండెకు సంబంధించిన వ్యాధులు చెక్ అప్ చేసి అవసరమైన వారికి ప్రభుత్వపరంగా ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ ద్వారా నైనా వారికి మేలైన వైద్యం కల్పించాలని పట్టణంలో అందరూ ఆరోగ్య వంతులుగా ఉండాలని అలాగే విద్యావంతులుగా ఉండాలని సంకల్పంతో ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశామని వివరించారు. అలాగే ఈ క్యాంపులో సుమారు 320 పైచిలుకు ప్రతి ఒక్కరికి వచ్చిన వారందరికీ ఫ్రీ చెకప్ చేసి మందులు మెడిసిన్ కూడా అందించారు. ఈ కార్యక్రమంలో బొల్లవరం భాష, అలీ అక్బర్, ఎండి అయూబ్ ఖాన్, మాబు సాహెబ్, ఖలీల్, ఎస్ఎం భాష, టి మహబూబ్ భాష, సేమియాలు భాష, షేక్ గఫూర్, పూలమండి నూర్, టింబర్ డిపో షఫీ, షబ్బీర్, యూసుఫ్, ఫరాన్. తదితరులు పాల్గొన్నారు

## రాజంపేటలో రెపరెపలాడిన ఎర్రజెండా వైభవంగా మేడే వేడుకలు

రాజంపేట అర్బన్, మే1 ప్రభాతవా 139 వ మేడే సందర్భంగా రాజంపేట వ్యాప్తంగా ఉన్న భవన నిర్మాణ కార్మికులు ఆధ్వర్యంలో మేడే వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ దగ్గర నుండి కార్మిక ప్రదర్శన నిర్వహించారు .తర్వాత పాత బస్టాండ్, ఆర్ఎస్ రోడ్డు, మీదుగా భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయం వరకు ఎర్రజెండాలతో ర్యాలీ నిర్వహించారు. ఏఐటీయూసీ కారణం వద్ద జిల్లా సిపిఐ కార్యదర్శి పిఎల్ నరసింహులు మే డే జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం రాజంపేట జిఎంసి కళ్యాణమండపం లో సభ నిర్వహించారు. ముందుగా శివ డాన్స్ అకాడమీ చేత కల్చరల్ ప్రోగ్రాములు ఎర్రజెండా చేత పట్టి ఎన్నో విప్లవ గీతాలకు మేడే సందర్భంగా కల్చరల్ ప్రోగ్రాములు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, పొందూరు కొండయ్య నాయుడు, బాపనయ్య నాయుడు, గుడారు సుబ్రహ్మణ్యం ,తేజాల ఆనంద్, కొల్లి రెడ్డయ్య, రాజంపేట బారాసోసియేషన్ అధ్యక్షుడు హనుమంత నాయుడు,ఎస్కే కరీం, తదితరులు పాల్గొన్నారు.




==============

# అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే చర్యలు తప్పవు

## అర్బన్ సిఐ చాంద్ బాషా

పులివెందుల ,జూన్ 15,ప్రభాత వార్త:
అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని అర్బన్ సీఐ చాంద్ బాషా అన్నారు.ఆదివారం మధ్యాహ్నం 3 గంటల నుండి పట్టణంలోని ఫుట్ పెట్రోలింగ్ ను అలాగే పలు లాడ్జిలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లాడ్జిలలో వచ్చే పోయే వారి సమాచార రిజిస్టర్ ను పరిశీలించారు. ప్రతి లాడ్జ్ నిర్వాహకులు తప్పనిసరిగా లాడ్జిలో బస చేసే వారి ఆధార్ కార్డుతో పాటు వారి వివరాలను రిజిస్టర్ నమోదు చేయాలని సూచించారు. జూదం, వ్యభిచారం వంటి సాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే లాడ్జిలను సీజ్ చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పనులు చేసుకోవడానికి అంతరాష్ట్రాల నుంచి వచ్చిన యువకులకు సిఐ పలు సూచనలు జారీ చేశారు.కార్యక్రమంలో ఎస్సై





విష్ణు నారాయణ హెడ్ కానిస్టేబుళ్ళు, కానిస్టే బుళ్ళు హోమ్ గార్డ్ లు తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరింపుతో ప్రాణాలు భద్రం ప్రతీ ఒక్కరు హెల్మెట్ ధరించి వాహనాలు నడపడం సురక్షితం

## వాహనాల తనిఖీలో అర్బన్ ఎస్ఐ సత్యనారాయణ



బద్వేల్ అర్బన్ జూన్ 15 ప్రభాతవార్త : వాహనదారులు ప్రతి ఒక్కరు పోలీసు నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని అర్బన్ ఎస్ఐ మాడిశెట్టి సత్యనారాయణ అన్నారు, ఆదివారం సాయంత్రం పలు ప్రధాన రహదారులలో వాహనాల తనిఖీ చేపట్టిన ఎస్ఐ సత్యనారాయణ మాట్లాడుతూ వాహనా దారులు హెల్మెట్ రింపుతో ప్రాణాలు సురక్షితమన్నారు, ప్రతీ ఒక్కరు హెల్మెట్ ధరించి ప్రయాణం చేయడం సురక్షితమన్నారు, హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతూ ఎక్కువ మంది తలకు గాయం కావడం వల్లే చనిపోతుండటం మనం చూస్తున్నామన్నారు. ఈ విచార ఘటనల వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, హెల్మెట్ ధారణతో ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చని సూచించారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నుండి తమను తాము కాపాడుకోవాలని తెలియజేశారు.ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్సు, వాహనాలకు సంబంధించిన పత్రాలను ఎప్పటికీ అప్పుడు సరి చూసుకుంటూ ఉండాలన్నారు, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లు వాహనాలు నడపరాదని, అతివేగం, ట్రిపుల్ రైడింగ్,సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదన్నారు, వాహనదారులు పోలీస్ చట్టాలను అధిగమిస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు, అలాగే ఆటో వారు తోపుడు బండ్ల వ్యాపారస్తులు ఎక్కడపడితే అక్కడ నిలిపి ట్రాఫిక్ అంతరానికి పాల్పడకూడదని పలువురికి తెలియజేశారు, ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది చక్రి, హోంగార్డు గురవయ్య, ప్రకాష్ తోపాటు పలువురు పాల్గొన్నారు

## ప్రజలకు అండగా.. ప్రజల్లో మనిషిగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి, జూన్,15 ప్రభాతవార్త
మంత్రిని కలిసేందుకు అత్యధిక సంఖ్యలో వచ్చిన ప్రజలు.అన్నమయ్య జిల్లా రాయచోటి టిడిపి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ప్రజలకు అందుబాటులో ఉండి, వారిని ప్రత్యక్షంగా కలుసుకున్నారు. మంత్రిని కలిసేందుకు భారీ సంఖ్యలో ప్రజలు క్యాంప్ కార్యాలయానికి హాజరై తమ సమస్యలను విన్నవించారు. ప్రతి ఒక్కరి సమస్యను ఓపికతో విన్న మంత్రి గారు, వాటి పరిష్కారానికి తగిన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ప్రజల్లో విశ్వాసం కలిగేలా, సానుకూల రాజకీయానికి ప్రతిబింబంగా ఈ కార్యక్రమం నిలిచింది.

## ఈ నెల 20 పాలిటెక్నిక్ కళాశాలలో కౌన్సెలింగ్ ప్రారంభం

ప్రొద్దుటూరు క్రైం, జూన్ 15, ప్రభాతవార్త:
పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లమో కోర్సుల ప్రవేశాలకు ఈనెల 20వ తేదీ నుంచి కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం కానున్నట్లు ప్రొద్దుటూరు, కొర్రపాడు రోడ్డులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ జె.అశోక్‌బాబు పేర్కొన్నారు. కౌన్సెలింగ్‌కు సంబంధించిన ప్రాసెసింగ్ ఫీజును ఈనెల 20వ తేదీ నుంచి 27 వరకు ఆన్‌లైన్ విదానంలో చెల్లించాలని రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ వెల్లడించిందని పేర్కొన్నారు. పాలీసెట్ పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థులకు ఈనెల 21వ తేదీ నుంచి 28 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. .

# విమాన మృతులకు ఆర్ఎంపి వైద్యుల నివాళి

రాజంపేట జూన్ 15 ప్రభాతవార్త
రాజంపేట డివిజన్ ఆర్ఎంపి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అహ్మదాబాద్ విమాన ప్రమాద మృతులకు ఘన నివాళులు అర్పించారు.ఆర్ అండ్ బి బంగ్లా నుండి, నాగులు మాని వీధి గాంధీ విగ్రహం వరకు ,కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అహ్మదాబాద్ నుండి లండన్ కు బయలుదేరిన విమానం కొద్దిసేపటికే ఎయిర్ క్రాస్ అయ్యి మెడికల్ విద్యార్థులు ఉండే కాలేజ్ మీద పడి విద్యార్థులు కొంతమంది మరణించినారు. విమానంలో ఉన్న వారందరూ241 మంది మరణించినారు .వారందరికీ ఘన నివాళి అందిస్తూ



వారికి న్యాయం జరగాలని, వాళ్ల కుటుంబానికి ధైర్యాన్నివ్వాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా జనరల్ సెక్రెటరీ డాక్టర్ డివిఎస్ రాజు, రాజంపేట అధ్యక్షులు డాక్టర్ ఎంవి.రమణ, సీనియర్ డాక్టర్ వైసీ,డాక్టర్ శివకుమార్ , డాక్టర్ డి.రామయ్య, డాక్టర్ రాజా, డాక్టర్ సిహెచ్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ రాజశేఖర్, నాజర్, రాజంపేట టిడిపి పార్లమెంట్ మహిళా వైస్ ప్రెసిడెంట్ దాసరి వాణి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీల్లో పైసలు లేవు డాక్టర్ తులసి రెడ్డి

వేంపల్లి: జూన్ 15 (ప్రభాత వార్త)



:గ్రామ పంచాయతీ లలో పైసల్ లేని కారణంగా పారిశుధ్యం పడకేసింది అని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి అన్నారు. ఆదివారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ 2024 25 ఆర్థిక సంవత్సరం రెండవ విడత 15వ ఆర్థిక సంఘం నిధులు రు 1121 కోట్లు కేంద్ర ప్రభుత్వం 5 నెలల క్రిందట రాష్ట్రానికి విడుదల చేసింది.అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ లకు నిధులు విడుదల చేయలేదు. గ్రామ పంచాయితీలు సిబ్బందికి జీతాలు ఇవ్వలేని పరిస్థితి లో వున్నాయి.పంచాయితీల్లో పారిశుధ్యం పడకేసింది.అంటు వ్యాధులు ప్రబలు తున్నాయి. వేంపల్లి గ్రామ పంచాయతీ లో 6 నెలలుగా సిబ్బందికి జీతాలు లేవు.వెంటనే రాష్ట్ర ప్రభుత్వం 15 వ ఆర్థిక సంఘం నిధులను పంచాయితీలకు విడుదల చేయాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకం క్రింద రైతులు వడ్డీకి అప్పు తెచ్చి గోకులం, మినీ గోకులం షెడ్లు నిర్మించుకున్నారు. 6 నెలలయింది. కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు రాని కారణంగా రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు.

# కలికిరి డిప్యూటీ తహసీల్దార్‌గా సయ్యద్ అహ్మద్



కలికిరి, జూన్ 15, ప్రభాతవార్త: కలికిరి మండలం డిప్యూటీ తహసీల్దార్‌గా సయ్యద్ అహ్మద్‌ను నియమిస్తూ జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఉత్తర్వులు విడుదల చేశారు. కలికిరి మండలం విధులు నిర్వహిస్తున్న నవీన్‌ను తంబళ్లపల్లె మండలం డిప్యూటీ తహసీల్దార్‌గా బదిలీ చేశారు. ఆయన స్థానంలో పెద్దమండెం డిప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న సయ్యద్ అహ్మద్‌ను నియమించారు.

# క్షయ వ్యాధిగ్రస్థులకు కిట్లు పంపిణీ

కలికిరి, జూన్ 15, ప్రభాతవార్త:
కలికిరి మండలంలో క్షయవ్యాధితో బాధపడుతున్న వ్యాధిగ్రస్థులకు కలికిరి మండలం రెడ్డి జేఏసీ సంఘం అధ్యక్షులు పులి సత్యనారాయణరెడ్డి, ముస్లిం మైనార్టీ జేఏసీ అధ్యక్షులు హనీఫ్ అండగా నిలిచారు. కిట్లు కొనుగోలు చేయలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న క్షయవ్యాధిగ్రస్థులకు తమ వంతు ఆర్థిక సాయం అందించి వారిని ఆదుకోవాలని నాయకులు ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో రమేష్‌రెడ్డి, అడ్వకేట్ రాంప్రసాద్‌రెడ్డి, సభ్యులు సబహాన్, జావీద్, జాకీర్, మధురెడ్డి, బుల్లెట్ షఫీ, ఇర్ఫాన్, రాము, ఏకే వల్లీ, సోము, ఎంపీటీసీ బోగేష్,మహ్మద్ సాహీద్, విశ్వనాథ్, వెంకటరెడ్డి, ఇర్ఫాన్ సాదిక్, మాజీ ఎంఈవో ఆదినారాయణరెడ్డి, ప్రముఖ కవి అబ్దుల్ ఖాదర్, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల వేధింపుల నివారణ పై అవగాహన కోర్టు సీనియర్ సివిల్ జడ్జి

బద్వేల్ అర్బన్, జూన్ 15, ప్రభాత వార్త
వయోవృద్ధుల వేధింపుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం బద్వేలు కోర్టు సీనియర్ సివిల్ జడ్జ్ వై.జే.పద్మశ్రీ బద్వేలు లోని ఆనంద నిలయం నిరాశ్రయుల వసతి గృహం ను సందర్శించారు. అక్కడ ఉన్నటువంటి వృద్ధులను పేరుపేరునా పలకరించి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు .వయోవృద్ధుల కోసం మండల లీగల్ సెల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో అవగాహన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి సమాజంలో వృద్ధులు ఇతరులకు చెప్పుకోలేని విధంగా పలు రకాల సమస్యలతో ఇబ్బందులు పడుతూ వేధింపులకు గురవుతున్నారని , ఈ విషయంపై తగు కార్యాచరణ రూపొందించడం కోసం, ఐక్యరాజ్యసమితి 2018 వ సంవత్సరంలో జూన్ 15వ తారీఖున ప్రపంచ వయోవృద్ధుల వేధింపుల నివారణ దినోత్సవంగా అధికారికంగా ప్రకటించిందన్నారు. స్వచ్ఛంద సేవా సంస్థలకు పిలుపునిచ్చి ప్రజలకు దీనిపై అవగాహన కల్పించాలని ఐక్యరాజ్య సమితి పిలుపు ఇచ్చిందన్నారు. ఈ సందర్భంగా ఆశ్రయం లోని వృద్ధులను కలిసిన జడ్జి అవగాహన శిబిరం తో పాటు, వారికి విందు భోజనం ఏర్పాటు చేసి, స్వయంగా వడ్డించడంతోపాటు వృద్ధులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అదేవిధంగా ఆశ్రయం లో మొక్కలు నాటి, ఆనంద నిలయం నిర్వాహకులైన పిడతల రవికుమార్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో బద్వేలు కోర్టు సిబ్బంది., తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ అభినందన సత్కార కార్యక్రమం

వేంపల్లి: జూన్ 15 (ప్రభాత వార్త):తలిశెట్టి సుబ్రహ్మణ్యం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ గా పనిచేస్తూ పదోన్నతి పై ప్రధానోపాధ్యాయులుగా జడ్.పి.హెచ్.ఎస్, నూలివీడు, గాలివీడు మండలం వెళ్ళిన శ్రీ ఎస్. రాజశేఖర్ మరియు స్కూల్ అసిస్టెంట్ గణిత శాస్త్ర ఉపాధ్యాయుడుగా పనిచేస్తూ పదోన్నతి పై ప్రధానోపాధ్యాయులుగా జడ్పీహెచ్ఎస్, నాగవరం,



చిట్వేల్ మండలం వెళ్లిన శ్రీ బి. చంద్రమోహన్ రెడ్డి కి ఎస్ టి యు ఏ పి వేంపల్లి రీజియన్ పక్షాన ఏర్పాటు చేసిన ఆత్మీయ అభినందన సత్కార కార్యక్రమంలో వారిని ఘనంగా సత్కరించారు. రాష్ట్రోపాధ్యాయ సంఘం వేంపల్లి ప్రాంతీయ శాఖకు వారు చేసిన సేవలను స్మరిస్తూ వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రీజియన్ కన్వీనర్ శ్రీ ప్రతాపరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ సంగమేశ్వర్ రెడ్డి, రాష్ట్ర సీనియర్ నాయకులు శ్రీ నరసింహారెడ్డి, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ శ్రీ శివారెడ్డి, వేంపల్లి,చక్రాయపేట మండల శాఖల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు వారి సేవలను కొనియాడుతూ, వృత్తి ధర్మానికి. సంపూర్ణ న్యాయం చేసి ఎందరో విద్యార్థుల జీవితాలలో వెలుగులు ప్రకాశించేసి వారి ఉజ్వల భవిష్యత్తుకు మార్గదర్శకులుగా నిలిచారని, అలాగే ప్రధానోపాధ్యాయులుగా మరింత పేరు ప్రఖ్యాతులు తెచ్చుకునేలా కృషి చేయాలని కోరారు.

# ఈ నెల 20 నుంచి మహాభారత యజ్ఞం ప్రారంభం

కలికిరి, జూన్ 15, ప్రభాతవార్త:
కలికిరి-కలకడ రోడ్డు మార్గంలోని మహల్ క్రాస్ వద్ద ఈ నెల 20 నుంచి వచ్చే నెల 9 వరకు మహాయజ్ఞం ప్రారంభం కానున్నట్లు ధర్మకర్త మదనమోహన్‌రెడ్డి తెలిపారు. పగటి హరికథలు కుప్పం చెందిన భాగవతారిణి మాలతి ఆధ్వర్యంలో జరుగుతాయన్నారు. అదే విధంగా రాత్రి నాటకాలు పీలేరు వెంకటేశ్వర నాటక కళామండలి వారిచే నిర్వహించడం జరుగుతుందన్నారు. మహాభారత యజ్ఞం సందర్భంగా పాండవుల విగ్రహాలను గ్రామంలోని పురవీధుల్లో ఊరేగించడం జరుగుతుందన్నారు. ఈ మహాభారత యజ్ఞాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# రాజంపే టఅర్హులకు పింఛన్లు అందించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధి తెల్లవారకముందే పింఛన్ల పంపిణీలో జగన్ రాజు

రాజంపేట అర్బన్, మే1 ప్రభాతవా ర్త
ఎన్నికల హామీలో పింఛన్ల మొత్తం పెంచడమే కాకుండా అర్హులకు పింఛన్లు కొత్తగా అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. గురువారం తె ల్లవారకముందే లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా కింద పెంచల పంపిణీ కార్యక్రమంలో జగన్మోహన్ రాజు పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు.



రాజంపేట పట్టణం సాతుపల్లి వీధిలో రాజంపేట మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాసులుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధాప్య పింఛన్లు పొందుతూ దురదృష్టవశాత్తు మరణించిన భర్తల స్థానంలో భార్యలకు ఎలాంటి పరిశీలన లేకుండానే మరుసటి నెలలోనే పింఛన్లు మంజూరు చేసిన చరిత్ర చంద్రబాబు నాయకత్వం లోని కూటమి ప్రభుత్వందే అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, పొందూరు కొండయ్య నాయుడు, బాపనయ్య నాయుడు, గుడారు సుబ్రహ్మణ్యం ,తేజాల ఆనంద్, కొల్లి రెడ్డయ్య, రాజంపేట బారాసోసియేషన్ అధ్యక్షుడు హనుమంత నాయుడు,ఎస్కే కరీం, తదితరులు పాల్గొన్నారు.

## వేంపల్లి అమ్మవారిశాలలో సంకట హర చతుర్దశి పూజలు

వేంపల్లి: జూన్ 15 (ప్రభాత వార్త)



వేంపల్లె పట్టణంలో 121సంవత్సరాలు చరిత్ర గల శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ఈ నెల నుండి 21 నెలలు సంకటహర చతుర్థి పూజలు నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు అధ్యక్షురాలు బచ్చు భాగ్యేశ్వరమ్మ తెలిపారు.ఇందులో భాగంగా శనివారం ఆలయంలో వెలసిన వినాయకుడికి ఆర్యవైశ్య సంఘం,ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ నేతృత్వంలో వినాయకుడికి వేద మంత్రాలతో పంచామృతాభిషేకం,గణపతి పూజ,అర్చన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించామన్నారు.ఆర్యవైశ్య మహిళలు అష్టోత్తరాలు, సంకటహర చతుర్థి వ్రత కథ పటించారు.21 నెలలు సంకటహర చతుర్థి పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్,ఆలయ నిర్వాహకులు మిట్టా మోహన్ రావు,మహిళా మండలి కార్యవర్గ సభ్యులు,ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం,శ్రీ వాసవి కళ్యాణ మండపం,అవోపా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# వివాహిత అనుమాస్పద మృతి

పోరుమామిళ్ల రూరల్, జూన్ 15 ప్రభాతవార్త.
సుంకేసులపల్లి గ్రామంలో వివాహిత మహాలక్ష్మి అనుమానస్పదంగా మృతి చెందింది. వివాహిత మహాలక్ష్మిని ఉరివేసి చంపి భర్త చెడుమూరి నరేంద్ర అత్త ,మామలకు సమాచారం ఇచ్చినట్లు సమాచారం. పరారీ లో భర్త చెడుమూరి నరేంద్ర.
మృతురాలికి ఇద్దరు పిల్లలు ఉన్నారు

## అయ్యప్ప స్వామి ఆలయం లో ఘనంగా హోమాలు, పూజలు

గోపవరం, జూన్ 15, ప్రభాతవార్త
బద్వేల్ లోని నెల్లూరు రోడ్ యందు వెలసియున్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం యందు ఆదివారం రోజున తిరుపతి నుండి విచ్చేసిన తిరుచానూరు ఆలయ ప్రధాన పూజారులలో ఒకరైన శ్రీబాలాజీ స్వామి ఆధ్వర్యంలో ఘనంగా హోమాలు, పూజలు నిర్వహించారు. కార్యక్రమం అనంతరం బాలాజీ స్వామి వారు మాట్లాడుతూ, ఆలయం మిగతా నిర్మాణం వేగంగా జరగాలని, బద్వేల్ ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో పైడి కాల్వ శ్రీ చెన్న కేశవ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ హరి నారాయణ స్వామి, కడప జిల్లా ఆర్య వైశ్య వర్తక సంఘం గౌరవ అధ్యక్షులు, న్యాయవాది పివిఎన్. ప్రసాద్ , పాలక వర్గ సభ్యులు, సంఘ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## ప్రతిభాన్వేషణ కు అర్హత పొందిన ఉన్నత పాఠశాల విద్యార్థులు.

చిట్వేలి, జూన్ 15,ప్రభాతవార్త:
మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి జాతీయ ప్రతిభాన్వేషణ ఉపకార వేతనం కు ఎనిమిదో తరగతి చదువుతున్న మాచిరాజు లిఖిత సాయి, కొణిరెడ్డి హేమ సాయి, కారేటి యశ్వంతలు అర్హత పొందినట్లు బాధ్యప్రధానోపాధ్యాయులు దుర్గరాజు తెలిపారు. ఆదివారం తాను మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహించే ఈ పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థులకు ప్రతి సంవత్సరం 12000 చొప్పున నాలుగు సంవత్సరాల పాటు 48000 చేకూరుతుందన్నారు. ఈ అవకాశం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మాత్రమే ఉంటుందని హెచ్ఎం దుర్గరాజు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ శంకర్ రాజు అభినందించారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

వేంపల్లె :జూన్ 15(ప్రభాత వార్త)



స్థానిక శ్రీ చైతన్య హై స్కూల్ ఆవరణంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి మంచి స్పందన వచ్చినట్లు మానవత సేవా సంస్థ ఛైర్మన్ చక్రపాణిరెడ్డి చెప్పారు. ఆదివారం తిరుపతికు చెందిన అరవింద్ కంటి ఆసుపత్రి సహకారంతో మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో వేంపల్లెలోని శ్రీ చైతన్య హై స్కూల్ ఆవరణంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. దీంతో వేముల, చక్రాయపేట, వేంపల్లె మండలాల నుంచి రోగులు కంటి వైద్య పరీక్షలు చేయించుకోవడానికి రావడంతో పాఠశాల ఆవరణం కిటకిటాడింది. రోగులకు అరవింద్ కంటి ఆసుపత్రికి చెందిన వైద్యులు శ్రేయ, లక్ష్మి ప్రద్యూషా లు దాదాపు 400 మంది రోగులకు కంటి పరీక్షలు చేసినట్లు మానవతా సేవా సంస్థ ఛైర్మన్ చక్రపాణిరెడ్డి చెప్పారు. కంటి పరీక్ష చేయించుకున్న వారిలో 45 మందికి కంటి ఆపరేషన్లు చేసేందుకు ఎంపిక చేసినట్లు చెప్పారు. ఆపరేషన్లు చేయాల్సిన రోగులకు వేంపల్లె నుండి తిరుపతి అరవింద్ ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. కంటి ఆపరేషన్లు చేయించు కొంటున్న రోగులకు శ్రీ చైతన్య పాఠశాల ఆధ్వర్యంలో ఉచిత భోజన వసతి ఏర్పాటు చేసి తిరుపతి అరవింద్ ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరం కార్యక్రమంలో మానవతా సేవా సం స్థకో చైర్మన్ కావలి కృష్ణ తేజా, రీజినల్ చైర్మన్ చల్లా బాలాజీ, మానవతా అధ్యక్షులు పోతిరెడ్డి శ్రావణ్ కుమార్, ఉపాధ్యక్షులు యోగేశ్వర బాబు, కోశాధికారి శ్రీకళ, ఈసి ఎడ్యుకేషన్ చైతన్యకుమార్, ఈసి అవేర్నెస్ శశింద్ర కుమార్ రెడ్డి, మానవతా డైరెక్టర్ కుప్పల గంగయ్య, అరవింద్ కంటి ఆసుపత్రి కొఆర్డినేటర్ గౌరి శంకర్, అరవింద్ ఆసుపత్రి సిబ్బంది, మానవతా సంస్థ సభ్యులు, శ్రీ చైతన్య పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# టైపురైటింగ్ షార్ట్ హ్యాండ్ అత్యధిక మార్కులు సాధించిన వారికి బహుమతి ప్రధానోత్సవం

శ్రీ సి.కె.ఆర్.మినీ ఫంక్షన్ హాలులో టైపురైటింగ్ షార్ట్ హ్యాండ్ ఇన్స్టిట్యూట్స్ అసోసియేషన్ టైపురైటింగ్ మార్చి 2025లో అత్యధిక మార్కులు సాధించిన వారికి బహుమతి ప్రధానోత్సవం జరిగినది. ముఖ్య అతిధిగా స్థానిక పాలిటెక్నిక్ జనరల్ సెక్షన్ ముఖ్యాధిపతి శ్రీ శీజు గౌరి శంకర్ గారు విచ్చేసి విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందచేశారు.సంఘ అధ్యక్షులు శ్రీ శ్రీరాములు




సభనుద్దేశించి టైపురైటింగ్ మరియు షార్ట్ హ్యాండ్ సబ్జెక్టుల విశిష్టతను తెలియచేస్తూ ఇప్పటికి హై కోర్ట్ లో కోర్ట్ మాస్టర్ , స్టెనో పోస్ట్స్ వున్నాయని, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో టైపిస్టు పోస్ట్స్ భర్తీ చేస్తున్నారని తెలుపుతు, టైపురైటింగ్ నేర్చుకొని విద్యార్థులు తమ ఉజ్వల భవిషత్తును పెంపొందించుకో వలసినదిగా కోరారు. ముఖ్య అతిధి శ్రీ గౌరి శంకర్ గారు మాట్లాడుతూ, తాను డిగ్రీ తోపాటు టైపురైటింగ్ ను పాస్ అయ్యానని , టైప్ నేర్చుకోవడం వలన ఇంగ్లీష్ లో స్పెల్లింగ్లు, వాక్య నిర్మాణం తదితర విషయాలు అవలోకగా వస్తాయని తెలిపారు.తరువాత మార్చి 2025 సాంకేతిక విద్యా మండలి పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన వారికి జ్ఞాపిక, సర్టిఫికెట్స్ లను బహుకరించారు.ఈ సమావేశంలో సంఘ అధ్యక్షులు శ్రీరాములు మరియు మూర్తి, నాగరాజు, విజయ కుమార్, రమేష్ బాబు, కృష్ణ మూర్తి , నరసింహులు, నాగేశ్వర్, ప్రభాకరరావు తదితరులు ప్రసంగించారు.ఈ కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించిన సిద్ధవటం రమేష్ ప్రిన్సిపాల్ శ్రీ లలితా టెక్నికల్ ఇన్స్టిట్యూట్ తిరుపతి వారికి ఆఫ్సియా తరుపున ప్రత్యేక ధన్యవాదాలు .




## బడి గుడి స్వచ్ఛంద కార్యక్రమంలో బ్రహ్మంగారిఆలయం పరిశుభ్రత

బ్రహ్మంగారిమఠం జూన్ 15
ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో, మరియు శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి గుడి నందు, ములే రామమునిరెడ్డి ఆధ్వర్యంలో గుడి బడి స్వచ్ఛంద సంస్థ ప్రొద్దుటూరు వాస్తవ్యులు స్వచ్ఛందంగా గుడిని పరిశుభ్రం చేయడం జరిగిందని మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి తెలిపారు. స్వచ్ఛంద సంస్థ వారికిశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దర్శనం, ఏర్పాటు చేసి అనంతరం వారిని ఘనంగా సన్మానించి ప్రసాదాలు అందజేయడం జరిగింది. అనంతరం స్వచ్ఛంద సంస్థ వారు మాట్లాడుతూ గుడి బడి కార్యక్రమం ద్వారా ఆలయాలలో పరిశుభ్రం చేస్తామని వారు తెలిపారు. అనంతరం ములె రామ మునిరెడ్డి ఆలయ మేనేజర్ ఈశ్వరచారిని, సీనియర్ సిబ్బంది అదాని వెంకట నారాయణను సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో సిబ్బంది పెద్ద సుబ్బరాయుడు, చిన్న సుబ్బారాయుడు, ఇటుకల పవన్ కుమార్ గౌడ్, సన్నెబోయిన గురుప్రసాద్ ,తదితరులు ఉన్నారు.

## సొంత నిధులతో పాఠశాలను అభివృద్ధి పరుస్తున్న హెచ్ ఎమ్

బ్రహ్మంగారిమఠం జూన్ 15
నీకు పని చేస్తే నాకేమిస్తావ్ అన్న ఈ కాలంలో...తన సొంత నిధులతో తను పనిచేయుచున్న పాఠశాలను అభివృద్ధి పరుస్తున్న ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణారెడ్డిని గ్రామస్తులు ప్రశంసిస్తున్నారు.పూర్తి వివరాల్లోకెళితే.. మండల కేంద్రమైన బ్రహ్మంగారిమఠంలోని గోవిందమాంబ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు లక్ష్మణారెడ్డి ప్రధానోపాధ్యాయుడుగా ఇక్కడికి వచ్చి కేవలం మూడు రోజులు కావడం గమనార్హం.వాటర్ పైప్ లైన్ సక్రమంగా లేక పోతే పాత పైపుల స్థానంలో కొత్త పైపులు బిగించడం అలాగే విద్యార్థినీ విద్యార్థులు చేతులు కడుగుకొనేందుకై హ్యాండ్ వాష్(భోజనం చేసిన తర్వాత), అలాగే ఆ కడిగిని నీరు ఎక్కడంటే అక్కడ పోకుండా గుంత తవ్వి దానికి సిమెంటు రింగులు వేసి ఆ నీటిని గుంతకు పోయేటట్లు ఏర్పాటు చేయడం జరుగుతుంది. అలాగే స్కూల్ ఆవరణలో మొక్కలు కూడా నాటడం జరిగింది.ఈ మొక్కలను కాపాడి,పెద్ద అయితే స్కూల్ ఆవరణం ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుంది.ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణారెడ్డికి,అదే పాఠశాలలో పనిచేయుచున్న లెక్కల కొండారెడ్డి తోడవడంతో అభివృద్ధి పనులు ముందుకు కొనసాగుతున్నట్లు లక్ష్మణారెడ్డి తెలియజేశారు.



## డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి వైద్య, సామాజిక సేవకు గుర్తింపు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి



ప్రొద్దుటూరు, జూన్ 15, (ఆంధ్రప్రభ): డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి వైద్య, సామాజిక సేవకు గుర్తింపు ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమితులవ్వడం అని ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక శ్రీరాములపేటలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం నూతన పాలకమండలి సభ్యులుగా నియమితులైన డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి అభినందన సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రొద్దుటూరుకు వైద్య ఆరోగ్యశాఖ శాఖ మంత్రిగా సత్యకుమార్, ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులుగా వరుణ్ కుమార్ రెడ్డి అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. డాక్టర్ స్థాయి పెరిగినందుకు చాలా సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు అంకాల్ కొండయ్య, కోశాధికారి భోగా గంగాధర్, సి.పి.యస్ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, రాయలసీమ వ్యాయామ శిక్షణ కళాశాల ప్రిన్సిపాల్ శెట్టిపల్లె రవిశంకర్, అధ్యాపకులు డాక్టర్ పంజగల మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.